క్లుప్తంగా

క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ప్రారంభం



టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభిస్తున్న కోచ్‌లు

నిజామాబాద్‌నాగారం : నిజామాబాద్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్–19 క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌ను శనివారం అర్సపల్లిలో శైలేజా మైదానంలో ప్రారంభమయ్యాయి. కోచ్ నయూమ్, ఫారస్‌లు టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. మొదటి మ్యాచులో గ్రీన్ వర్సెస్ ఏల్లో మధ్య జరిగింది. టాస్ గెలిచి గ్రీన్‌జట్టు బ్యాటింగ్ చేయగా 10 వికెట్లకు గాను 255 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఏల్లో జట్టు 150 పరుగులకే అలౌట్‌కావడంతో గ్రీన్ జట్టు గెలిచింది. రెండో మ్యాచ్‌లో బ్లాక్ వర్సెస్ బ్లూ బ్లాక్ మధ్య పోటీ జరిగింది. ఇందులో టాస్ గెలిచిన బ్లూ బ్లాక్‌జట్టు నిర్ణీత ఓవర్లలో 130 పరుగులు చేసి అలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బ్లాక్ జట్టు నిర్ణీత ఓవర్లలో 105 పరుగులు చేసి అలౌట్‌కావడంతో బ్లూ బ్లాక్‌జట్టు గెలిచింది.

ఆలయాల పరిరక్షణ మన బాధ్యత



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నిజామాబాద్ రూరల్: ఆలయాలను పరిరక్షించుకోడం మన బాధ్యత అని జిల్లా ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. శనివారం నగరంలోని కబ్జాకు గురువుతున్న బోధన్ రోడ్‌లోని ఆటోనగర్ హనుమాన్ మందిరాన్ని రక్షించటానికి సహకరించాలని శ్రీ హనుమాన్ మందిర పరిరక్షణ కమిటీ ప్రతినిధులు ఎంపీని కోరారు. ఈ సందర్భంగా ఇందల్వాయి కిషన్ గంట్యాల వెంకటేశ్, అంబదాస్ రావు, మల్లేశ్ గౌడ్, దోర్నాల రవి, శాతాల లింబాద్రి, మధు తదితరులు అర్బన్ బీజేపీ క్యాంపు ఆఫీసులో అర్వింద్ కు వినతి పత్రం అందించారు.

గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

నిజామాబాద్ అర్బన్ : గౌడ అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గౌడ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు ఎం .వెంకటేశ్వర్ గౌడ్ ప్రకటనలో తెలిపారు. 2024– 25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆదివారం న్యూ అంబేడ్కర్ భవన్‌లో ఉదయం 10 గంటలకు ఈ పురస్కారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న రమ

నిజామాబాద్ సిటీ : కేంద్ర ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, వాటిని రద్దుచేసేవరకు కార్మికులు ఐక్యపోరాటాలకు సిద్ధంకావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రమ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని నాందేవ్‌వాడలోని పార్టీకార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో రమ మాట్లాడారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిలువరించేందుకు, ప్రాథమిక హక్కులను రక్షించుకొనేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు చేయబోయే సమ్మెలో ప్రతి కార్మికుడు పాల్గొనాలని కోరారు. జులై 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు రమేష్ బాబు, శంకర్ గౌడ్, నూర్జహాన్, గంగాధర్, నన్నేసాప్, శ్రీనివాస్, రాజ్, విజయ, మోహన్, గణేష్ , రమేష్, గంగాధర్, మహేష్ , జాదవ్, మురళి, రాములు, షేక్ అబ్దుల్, విమలమ్మ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



వేల్పూర్ : వేల్పూర్ మండలం లక్కోర గ్రామంలోని పీకేటీపీ బీడీ సెంటర్‌లో టీయూసీఐ రాష్ట్ర ప్రథమ మహాసభల వాల్‌పోస్టర్లను నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈనెల 19న సిరికొండ మండల కేంద్రంలో జరిగే నిజామాబాద్ ఉమ్మడి జిల్లా మహాసభ , 21,22 తేదీలలో నిజామాబాద్‌లో జరిగే రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి జి.అరవింద్, నాయకులు గంగాధర్, లింబాద్రి, అన్వర్, పద్మ, హేమలత, సాయన్న, రాజేందర్, ఆనంద్, కావేరి తదితరులు పాల్గొన్నారు.

నెరవేరుతున్న సొంతింటి కల

- కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- ఫైలట్ ప్రాజెక్టు కింద ధర్పల్లి మండలం సీతాయిపేట్ ఎంపిక
- సకాలంలో బిల్లులు చెల్లింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



సీతాయిపేట్‌లో తుది దశకు చేరిన ఇల్లు



స్లాబ్ దశలో ఉన్న ఇందిరమ్మ ఇల్లు

ధర్పల్లి: ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఫైలట్ గ్రామంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నిరుపేద కుటుంబాల సొంతింటి కళను సహకారం చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి పథకానికి శ్రీకారం చుట్టింది.

వేగవంతంగా నిర్మాణ పనులు

మండలంలోని సీతాయిపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. మొదటి విడత ఫైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన సీతాయిపేట గ్రామానికి 113 ఇళ్లు మంజూరయ్యాయి. 400 నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటిని నిర్మించాలని నిబంధన మేరకు అధికారులు 55 ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. ఇందులో 32ఇళ్లు బేస్ మెంట్ వరకు,12 ఇళ్లు రూఫ్‌లెవెల్ వరకు , మరో రెండు ఇళ్లకు స్లాబ్ పోయడం పూర్తయింది. 28 మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల చొప్పున, రూఫ్ వరకు గోడలు కట్టిన లబ్ధిదారులకు రూ.2 లక్షల చొప్పున ప్రభుత్వం బిల్లులు చెల్లించింది. ఇళ్ల నిర్మాణ పనులను గృహ నిర్మాణ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

నాలుగు దఫాలుగా బిల్లులు..

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో బేస్‌మెంట్ వరకు పూర్తి చేసిన వెంటనే అధికారులు ఏఐ టెక్నాలజీతో ఫోటోలను అప్లోడ్ చేయగానే వారం రోజుల వ్యవధిలోనే రూ.లక్ష నగదు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతుంది. రూఫ్‌లెవెల్ గోడల వరకు నిర్మాణం పూర్తి చేస్తే రూ.లక్ష, స్లాబ్ పూర్తయ్యాక రూ.2 లక్షలు, ప్లాస్టరింగ్, డోర్ ఫిట్టింగ్, కలర్ పూర్తయ్యాక చివరి బిల్లు రూ.లక్ష అందిస్తారు. ఇలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ఎంత వేగంగా పూర్తి చేస్తే బిల్లులు కూడా అంతే వేగంగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతున్నాయి. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంతోషంగా ఉంది



ఇందిరమ్మ ఇంటి నిర్మాణం మొదలు పెట్టాం. స్లాబ్ పోయడం పూర్తయింది. అధికారులు పరిశీలించి రూ.2 లక్షల బిల్లు మంజూరు చేశారు. ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అనుకుంటున్నాం. సొంతింటి కల నెరవేరుతుండడంతో సంతోషంగా ఉంది.

– కేశారం విజయ, లబ్ధిదారు, సీతాయిపేట్

రూ. రెండు లక్షలు జమ చేశారు



ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరైంది. అధికారులు సూచించినట్లు ముగ్గుపోసి ఇంటి నిర్మాణం మొదలుపెట్టాం. స్లాబ్ పోయడం పూర్తయింది. మొత్తం రూ. రెండు లక్షల వరకు బిల్లు వచ్చింది. వెంట వెంటనే బిల్లులు రావడం ఆనందంగా ఉంది.

–సుంచా సాయిరాం, లబ్ధిదారు, సీతాయిపేట్

బిల్లులు త్వరగా వస్తున్నాయి



ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రోత్సహిస్తున్నాం. ఫైలట్ గ్రామంగా ఎంపిక చేసిన సీతాయిపేట్ గ్రామంలో ఇందిరమ్మ నిర్మాణాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. నిబంధనల మేరకు ఇల్లు నిర్మించుకుంటే వెంటనే బిల్లులు చెల్లిస్తున్నాం.

– బాలకృష్ణ, ఎంపీడీవో, ధర్పల్లి

నర్సయ్య పోరాటస్ఫూర్తితో బలమైన ఉద్యమాలను నిర్మిద్దాం



నివాళులర్పిస్తున్న నాయకులు

డిచ్‌పల్లి: అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు, అమరుడు కామ్రేడ్ నాయక్‌వాడి నర్సయ్య పోరాటస్ఫూర్తితో బలమైన రైతాంగ ఉద్యమాలను నిర్మిద్దామని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ మండల కార్యదర్శి జేపీ గంగాధర్ పేర్కొన్నారు. డిచ్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మెంట్రాజ్‌పల్లి గ్రామంలో కామ్రేడ్ నర్సయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జేపీ గంగాధర్ మాట్లాడుతూ.. నిజాంసాగర్ ఆయకట్టు కోసం జరిగిన రైతు ఉద్యమం, సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీ పునఃప్రారంభించాలని జరిగిన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని గుర్తు చేశారు. నర్సయ్య మరణం రైతు, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు వాసరి సాయినాథ్, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుప్రియ, ఎస్.లక్ష్మి, శాంత, మేకల రాజమణి, పాండు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయడం అభినందనీయం



ప్రశంసపత్రాలు అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

సిరికొండ: రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమని హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్ పేర్కొన్నారు. మండలంలోని తూంపల్లి గ్రామంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాతలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశంసపత్రాలు అందజేశారు. పలుమార్లు రక్తదానం చేస్తు ప్రాణదాతలుగా నిలుస్తున్న హరీష్‌గౌడ్, బాలరాజ్, రాజు, కిషన్, , రవి, మహేష్, శేఖర్, రాజేశ్వర్, గోపాల్‌లను అభినందించారు. శ్రీకాంత్ మాట్లాడుతు రక్తదానం చేయడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు అన్నారు. వీడీసీ చైర్మన్ లక్ష్మణ్‌గౌడ్, ఫౌండేషన్ వైస్ చైర్మన్ రాజేందర్, రవి, ప్రశాంత్, యశ్వంత్, బాలరాజ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి



రక్తదానం చేస్తున్న సిబ్బంది

నిజామాబాద్‌నాగారం: యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి రక్త నిధి కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కావ్య అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని శనివారం జోయ్ ఆలుక్కాస్ జ్యువెలరీ షోరూం నిజామాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి రక్తనిధి కేంద్రం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ కావ్య విచ్చేసి మాట్లాడారు. జోయ్ ఆలుక్కాస్ సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి రక్త నిధి కేంద్రానికి రక్తదానం చేయడం వలన నిరుపేద రోగులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. యువత అపోహలకు తావివ్వకుండా రక్తదానం చేయాలని సూచించారు. సామాజిక స్పృహతో సిబ్బంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది రక్తదానానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సంజయ్, అకౌంట్స్ మేనేజర్ జితిన్, ఫ్లోర్ మేనేజర్ మణికండన్, సిబ్బంది సనూప్, పీఆర్‌వో పిప్పెర నరేందర్, రక్త నిధి కేంద్రం సిబ్బంది ప్రేమ్ చంద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు .

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నిజామాబాద్‌రూరల్ : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మోపాల్ ఎస్సై యాదగిరిగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కంజర్ గ్రామంలో గంజాయి, మత్తుపదార్థాలపై అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్య

నిజామాబాద్ రూరల్: మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని జెడ్పీ మాజీ చైర్మన్ దాదాన్న గారి విఠల్ రావు పేర్కొన్నారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఏసీబీ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని హితవు పలికారు.

జీపీ కార్మికులకు అందని వేతనాలు

- నందిపేటలో 110 మంది..
- ఆర్థిక ఇబ్బందుల్లో కార్మికులు
- నిధులు విడుదల చేయాలని వినతి



నందిపేటలో చెత్తను సేకరిస్తున్న కార్మికులు

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని అన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే పంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు అందడంలేదు. మండలంలో మొత్తం 20 గ్రామపంచాయతీలు ఉన్నాయి. జనాభా ప్రాతిపదికన గ్రామాల్లో పారిశుద్య పనులు చేపట్టడం కోసం ప్రభుత్వం ఆయా జీపీల పరిధిలో మల్టీపర్పస్ వర్కర్ల పేరున 110 మంది పంచాయతీ కార్మికులను నియమించింది. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో విశేష కృషి చేస్తున్న కార్మికులకు గత మార్చి, ఏప్రిల్, మే నెలలకు సంబందించి వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలే అరకొర వేతనాలు అవికూడ నెల నెలా రాకపోవడంతో ఇబ్బందిగా ఉందని వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు వెంటనే స్పందించి వేతనాలు విడుదల చేయాలని పంచాయతీ కార్మికులు కోరుతున్నారు.

మూడు నెలల జీతం రావాలే..

నందిపేట గ్రామపంచాయతీ కార్మికురాలిగా పనిచేస్తున్నాను. అసలే తక్కువ జీతానికి పనిచేస్తున్నాం. అదికూడ మూడు నెలలుగా రాకపోవడంతో కుటుంబాలు గడవడం కష్టంగా ఉంది. సార్లు స్పందించి తొందరగా జీతాలు ఇవ్వాలి. – నల్గొండ చిన్నక్క, పంచాయతీ కార్మికురాలు, నందిపేట

నిధులు విడుదల కాగానే జమ చేస్తాం

మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలకు సంబంధించిన వేతనాల కోసం ఇదివరకే టీఎస్ బీపాస్ అకౌంట్‌లో చెక్కులను పంపించాం. ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే వారి ఖాతాల్లో జమ అవుతాయి.

– లక్ష్మీప్రసాద్, ఎంపీవో, నందిపేట మండలం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మోర్తాడ్: భీమ్‌గల్ పట్టణంలోని లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శని వారం కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. 20 కుటుంబాలకు చెందిన వారు తమ కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలైతే వారికి మెరుగైన వైద్యం చేయించారు. వీరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అయ్యేలా కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గం ఇన్‌చార్జీ ము త్యాల సునీల్‌రెడ్డి కృషి చేశారని నాయకులు తె లిపారు. కార్యక్రమంలో జేజే నర్సయ్య, పర్స అనంత్‌రావు, నీలం రవి, షాదుల్లా దావుద్, అంజుమ్, తోట సతీష్, వాకా మహేష్, నలు గురి శ్రీను, రెహమాన్, సాయిబాబా, మందుల కిరణ్, విక్రమ్, పత్రి రాజేందర్, మొండి రాజన్న, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలికకు ఆర్థిక సహాయం



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని బజార్‌కొత్తూర్‌లో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలికకు ఆదివాసి నాయక్‌పోడు కులస్తులు ఆర్థిక సహాయం అందించారు. భవాని అనే బాలిక ఏడాది వ్యవధిలోనే తలిదండ్రులను కోల్పోయింది. దీంతో జిల్లా నాయక్‌పోడు కులస్తులు శనివారం గ్రామానికి వచ్చి భవానికి రూ. 90 వేల ఆర్థిక సహాయాన్ని, నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. నిజామాబాద్‌లో ఉన్న విజయలక్ష్మి హాస్పిటల్ మేనేజింగ్ డైరక్టర్ బండారి భోజన్న తన వంతుగా రూ. 50 వేలతో పాటు కులసంఘం సభ్యులు పోగు చేసి రూ.40 వేలు అందజేశారు. ఇందులో నుంచి రూ. 75 వేల భవాని పేరు బ్యాంకులో డిపాజిట్ చేసి మిగతా రూ. 15 వేల నగదును నిత్యవసర జీవనోపాధి ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదివాసి నాయకపోడు గౌరవ అధ్యక్షులు బండారి భోజన్న, జిల్లా అధ్యక్షులు గాండ్ల రాంచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ లోలం గంగాధర్, ఉద్యోగుల సేవాసంఘం అధ్యక్షులు కోండ్రు నవీన్, పీజీ హెచ్ఎం సింగం వనిత, మండల నాయకులు మన్నె సాగర్, దుంపల శ్రీనివాస్, మేడిపల్లి గౌతం, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి చిత్రం



గౌతంనగర్‌లో జనావాసాల మధ్య నిలిచిన మురుగు

జనావాసాల మధ్య మురుగు

నిజామాబాద్‌అర్బన్ : నగరంలో 40వ డివిజన్‌లోని గౌతంనగర్‌లో జనావాసాల మధ్య మురుగు నిల్వ ఉంటోంది. దీంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. మురుగు దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి.

– మెతుకు శివకుమార్, 40వ డివిజన్

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 | నిజామాబాద్ రూరల్ - 97053 46541

ప్రభుత్వం తక్షణమే పీఆర్‌సీని ప్రకటించాలి



మాట్లాడుతున్న సత్యానంద్

నిజామాబాద్ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పీఆర్‌సీని ప్రకటించి, పెండింగ్ డీఏ, బిల్లులను తక్షణమే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి డి. సత్యానంద్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మల్లుస్వరాజ్యం ట్రస్టు కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటును పూర్తిగా నిలిపివేయాలని, ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుడిని, తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, 317 జీవో బాధితులను వారి స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు కేటాయించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. అన్ని కేటగిరిల పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేయాలని, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం జాప్యం చేస్తే టీఎస్‌యూటీఎఫ్ పక్షాన పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఉపాధ్యక్షులు, మల్లేష్, ట్రెజరర్ రాజారామ్, జిల్లా కార్యదర్శులు జనార్దన్, సాయన్న, బాబులు, శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు రఘు, రాజేశ్వర్, ప్రభాకర్, లింగం, బాలరాజు, లింబగిరి స్వామి, రవీందర్, భూమేశ్వర్, బాజన్న, సుధాకర్ శ్యామ్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లేక ఆగిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



జాన్కంపేట్‌లో గుంతలకే పరిమితమైన ఇందిరమ్మ ఇల్లు

వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్, సాహెబ్‌పేట్, అమీనాపూర్, లక్కోర, పడగల్ గ్రామాలలో ఇసుక లేక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆగిపోయిందని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తుందని ప్రక టించినా, ఇసుక సరఫరా కావడం లేదని వాపోతున్నారు. ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు తొందరగా పనులు ప్రారంభించాలని అధికారులు చెప్పగా గుంతలు తీసి సిద్ధం చేశామన్నారు. ఇసుక కోసం అధికారులను అడిగితే రెవెన్యూ సదస్సుల్లో బిజీగా ఉన్నామని, ఉన్నత అధికారుల నుంచి కూపన్ బుక్‌లు రావాల్సి ఉందని చెబుతున్నారని వాపోయారు. వర్షాకాలం కావడంతో పిల్లర్ గుంతల్లో నీళ్లు నిండుతున్నాయని, ఇసుక ఉంటే ఈపాటికే అడుగు పిల్లర్లు పూర్తయ్యేవని పేర్కొంటున్నారు. వాగు సరిహద్దు ఉన్న గ్రామాల వారికి ఎటువంటి ఆటంకం లేకుండా ఇసుక లభిస్తుండగా, వాగు సరిహద్దు లేని తమ గ్రామాలకు ఇసుక లభించడం లేదన్నారు. రెవెన్యూ సదస్సులు ముగిసినందున వెంటనే ఇసుక సరఫరా చేసి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సహకరించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	99,400	వెండి(కిలో)	1,08,000
22 క్యారెట్స్	91,945		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	క్యాప్సికం	50	90
బెండకాయ	30	50	గాజరుగడ్డ	30	60
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	25	50	దోసకాయ	20	40
జిర్నిసుకాయ	100	150	ఆలుగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	30	60	గోబిపువ్వు	50	80
పాలకూర	80	120	బీట్‌రూట్	30	60
మెంతికూర	100	140	కరివేపాకు	40	60
కొత్తిమీర	40	60	చామగడ్డ	30	50
పుదీనా	70	100	చిక్కుడుకాయ	40	60

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1 తొలిప్రేమ-11.00,1.30,4.30,7.30, 10.30
స్క్రీన్-2 అందాల రాక్షసి-11.00, 4.30
హౌస్‌ఫుల్-5(హిందీ)-1.35, 7.30, 10.30
హౌస్‌ఫుల్-5(హిందీ)-1.35, 7.30, 10.30
స్క్రీన్-3 అందాల రాక్షసి-10.20
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1 హౌటూట్రైన్ యువర్ డ్రాగన్ (3డీ)-11.00, 1.45, 4.30
హౌటూ ట్రైన్ యువర్ డ్రాగన్ (3డీ ఇంగ్లీష్)-7.15,10.00
స్క్రీన్-2 హౌస్‌ఫుల్-5(హిందీ)-10.10, 4.25
జాన్ విక్-5-1.40
జాన్ విక్-5(ఇంగ్లీష్)-7.55, 10.40
ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-1.10
స్క్రీన్-3 ది హంటర్: చాప్టర్-1-11.10
ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్-1.50
జాన్‌విక్-5-4.20
హౌస్‌ఫుల్-5(హిందీ)-7.05, 10.35
పాడేరు 12 మైలు-8.00
స్క్రీన్-4 జాన్‌విక్-5-11.30
కట్టప్ప జడ్జిమెంట్-2.15 - పాప-4.50
అందాలరాక్షసి-7.35, 10.45
దేవి తొలిప్రేమ నటరాజ్ హౌస్‌ఫుల్-5 (హిందీ)